క్లుప్తంగా

పేదల ఆరోగ్యానికి రక్ష



హెల్త్ క్యాంపులో వైద్య సేవలపై ఆరా తీస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

కోడుమూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం కోడుమూరులో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఆయన తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీమంత్ మాదన్న, మదన్ శేఖర్, వైద్యులు యామిని, శృతి, హెల్త్ సూపర్‌వైజర్ కమాల్ సాహెబ్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కర్నూలు(అగ్రికల్చర్): విద్యుత్ లైన్‌ల మరమ్మతు పనుల కారణంగా శనివారం కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ప్రకటించారు. క్యాంపస్ సెక్షన్ డీ2 సబ్ డివిజన్ పరిధిలోని మద్దూర్‌నగర్, 4వ తరగతి ఉద్యోగుల కాలనీ, సాయి వైబవ్ నగర్, చెక్‌పోస్టు ఏరియా, శేషాద్రి నగర్, బృందావన్ నగర్, మారుతీనగర్, అరుందతి నగర్ పరిసరాలు, రెవెన్యూ కాలనీ, శ్రీరామ్‌నగర్, మారుతి మెగాసిటీ, పోస్టల్ కాలనీ, ధనలక్ష్మినగర్, కమలానగర్, టెలికామ్ నగర్, గఫార్‌నగర్, ప్రశాంతి నగర్, ఫుడ్ కార్పొరేషన్ ఏరియా, కిసాన్ నగర్, శ్రీనగర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, మాధవనగర్, సీ-బి క్యాంపులు, గాయత్రీ ఎస్టేటు, లక్ష్మీనగర్ ఏరియా, ఓల్డ్‌టౌన్ సెక్షన్ పరిధిలో మొత్తం ఓల్డ్ ఏరియా, జొహరాపురం, ఇందిరమ్మ బిల్డింగ్స్, జొహరాపురం హౌసింగ్ బోర్డు జమ్మిచెట్లు ఏరియా,.ఎస్టేటు సెక్షన్ పరిధిలో ఇండస్ట్రియల్ ఎస్టేటు, అబ్బాస్ నగర్, క్రిష్ణానగర్, రామకృష్ణానగర్, రామచంద్ర నగర్, గుత్తి పెట్రోలు బంక్ ఏరియా, శరీన్‌నగర్, కల్లూరుతో పాటు పందిపాడు, లక్ష్మీపురం, దూపాడు, పెద్దటేకూరు, చిన్నటేకూరు, తడకనపల్లి, బస్తిపాడు, పుసులూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వెల్లడించారు. సంతోషనగర్, సెంట్రల్, బళ్లారి రోడ్డు, పవర్ హస్ సెక్షన్ల పరిధిలోని కాలనీల్లో కూడా విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సెలవురోజుల్లోనూ కౌంటర్ల ఏర్పాటు

కర్నూలు (టౌన్): సెలవు రోజుల్లోనూ నగర పాలక సంస్థ కార్యాలయంలో పన్ను వసూళ్ల కేంద్రాలు పనిచేస్తాయని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏకమొత్తంలో పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. రెండో శనివారం, ఆదివారం కూడా పన్ను కౌంటర్లు పనిచేస్తాయని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు



రూట్ మార్చ్ చేస్తున్న పోలీసు బలగాలు

ఓర్వకల్లు: ఎన్నికల దృష్ట్యా మండలంలోని తిప్పాయిపల్లె, బ్రాహ్మణపల్లె, శకునాల, కాల్వ, గుడుంబాయి తండాలో శుక్రవారం సీఆర్‌పీఎఫ్ బలగాలు రూట్ మార్చ్ నిర్వహించారు. స్థానిక ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో వీధుల్లో తిరుగుతూ ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

లక్కందిన్నెలో వ్యక్తి మృతి

దేవనకొండ: మండలంలోని లక్కందిన్నె పీర్లచావిడి వద్ద పెద్ద రంగస్వామి (50) అనే వ్యక్తి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న దేవనకొండ సీఐ శ్రీనివాసులు ఘటనా స్థలానికి శుక్రవారం చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడిది అనంతపురం జిల్లా గుత్తి మండలం పూలకుంట గ్రామమని, కొన్నేళ్లుగా లక్కందిన్నె, పి.కోటకొండ, గుమ్మరాళ్ల చుట్టుపక్కల గ్రామాల్లోని గొర్రెల కాపరుల వద్దకు చేరుకుని, వారు పెట్టిన భోజనం తిని పని చేస్తూ వారు ఇచ్చే డబ్బులతో జీవనం సాగించేవాడన్నారు. ఒంటరిగానే తిరిగేవాడని, మద్యం సేవించే అలవాటు కూడా ఉందన్నారు. ఈనెల 10వ తేదీన లక్కందిన్నె గ్రామ దేవరలో పాల్గొని భోజనం చేసి 11వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో పీర్లచావిడి వద్ద మృత్యువాత పడినట్లు చెప్పారు. మృతుడి వదిన దుర్గమ్మ, భర్త రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

వికసించిన విద్యా కుసుమాలు

- సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థులు
- బాలికలదే పైచేయి



విజయ సంకేతం చూపుతున్న పాణ్యం కళాశాల సిబ్బంది

పాణ్యం: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. మండలంలోని ఏపీ మోడల్ కళాశాల, కస్తూర్బా గాంధీ, బీసీ రెసిడెన్సియల్ కళాశాల, ఏపీటీడబ్ల్యూఆర్ జేసీ విద్యార్థులు మంచి మార్కులు సాధించారు.

బీసీ బాలిక రెసిడెన్సియల్ కళాశాలలో 99 శాతం ఉత్తీర్ణత

పాణ్యం మండలం నెరవాడమెట్ట వద్దనున్న బీసీ రెసిడెన్సియల్ బాలికల కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ జయమ్మ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 96 మంది పరీక్ష రాయగా ఒక్కరు మినహా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో రిజ్వానాబీ 970 మార్కులతో సత్తాచాటింది. ప్రథమ సంవత్సరంలో 113 మంది గాను 112 మంది పాస్ అయ్యారు. ఎంపీసీలో వెంకటభరణి 457/470 మార్కులు సాధించాదు.

ఏపీ మోడల్ కళాశాల

ఏపీ మోడల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం 45 మందికి గాను 44మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ దినేష్‌బాబు తెలిపారు. ఎంపీసీలో షషీ ఎస్తేర్ 896 మార్కులు సాధించినట్లు చెప్పారు. మొదటి సంవత్సరంలో 41 మందికి 19 మంది ఉత్తీర్ణత సాధించారని.. ఎంపీసీలో సరితా 417/470 మార్కులతో ప్రతిభ చాటినట్లు చెప్పారు.

కస్తూర్బా గాంధీ కళాశాలలో..

సుగాలిమెట్ట వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరం 24 మందికి 22, ప్రథమ సంవత్సరం 19 మందికి గాను 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లలితకుమారి తెలిపారు.



రిజ్వానబీ, ఎంపీసీ 970



దివ్యబాయి, 488



పుష్ప, బైపీసీ 963

వీరిలో ఎస్ వైష్ణవి 922/1000, శైలజ 391/470 మంచి మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఏపీటీడబ్ల్యూఆర్‌జేసీలో 97 శాతం ఉత్తీర్ణత

నెరవాడమెట్టలోని ఏపీటీడబ్ల్యూఆర్‌జేసీలో ద్వితీయ సంవత్సరం 111 మంది విద్యార్థులకు గాను 109 మంది, ప్రథమ సంవత్సరంలో 133 మందికి 123 మంది విద్యార్థులు పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ రామ్‌నాయక్ తెలిపారు. ఎంపీసీలో రేణుకా భాయి 953, జూనియర్ ఇంటర్‌లో అకౌంట్స్ అండ్ ట్యాక్స్ గ్రూప్‌లో దివ్య బాయి 488/500 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

పాణ్యం చంద్రయ్య జూనియర్ కళాశాల

పాణ్యం చంద్రయ్య జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 43 మంది గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రామన్ తెలిపారు. బైపీసీలో పుష్ప 963 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఒకేషనల్ గ్రూప్‌లో 25 మందికి గాను 20 మంది పాస్ అయ్యినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సవం జనరల్‌లో 90కి 39, ఒకేషనల్‌లో 29మందికి గాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో హేమశ్రీ 427/470 మార్కులు సాధించారన్నారు.



శివరాజు, బైపీసీ, 955 మార్కులు



రంగస్వామి, ఎంపీసీ, 941



క్రిష్ణవేణి, సీఈసీ, 465



వసుంధర, బైపీసీ 879



సయ్యద్ అబిదా, బైపీసీ, 943



స్నేహిత్ కుమార్, ఎంపీసీ, 870



ముధుశేఖర్ బైపీసీ, 970



విజయిదు హెచ్ఈసీ, 468

సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థులు

సి.బెళగల్: ఇంటర్ ఫలితాల్లో సి.బెళగల్ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఉత్తీర్ణత శాతం 1.5 శాతం పెరిగిందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ల బలరాముడు, వంశీమోహన్, కేజీబీవీ ఎస్ఓ జ్యోతి తెలిపారు. మండలంలోని మూడు ప్రభుత్వ కళాశాలల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 180 మంది పరీక్షలు రాయగా 99 మంది ఉత్తీర్ణత(55 శాతం) సాధించారు. అలాగే సెకండ్ ఇయర్‌లో 165 మంది పరీక్ష లు రాయగా 100 (60 శాతం) ఉత్తీర్ణత నమోదైంది.

అంబేడ్కర్ గురుకులంలో..

సీనియర్ ఇంటర్‌లో 72 మంది పరీక్షలు రాయగా 52 మంది పాస్ (72 శాతం) అయ్యారు. జూనియర్ ఇంటర్‌లో 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54 పాస్‌తో 77 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ బైపీసీలో శివరాజు 955 మార్కులతో సత్తాచాటాడు. ఎంపీసీలో రంగస్వామి 941 మార్కులతో ప్రతిభ చూపాడు. జూనియర్ ఎంపీసీలో అభిరామ్ 436, బైపీసీలో జి. ప్రదీప్, ఎం.ప్రదీప్‌కుమార్ 408 మార్కులతో ప్రతిభ చాటారు.

కస్తూర్బాలో..

సి.బెళగల్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో బైపీసీ మొదటి సంవత్సరంలో 31 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 14 మంది (45శాతం) ఉత్తీర్ణత సాధించారు. అరుణ 390 మార్కులతో టాపర్‌గా నిలిచింది. సెకండ్ ఇయర్‌లో 26 మందికి గాను 24 మంది (92.3) పాస్ అయ్యారు. వసుంధర 879, అభిష్ట 871 మార్కులతో ప్రతిభ చూపారు.

మోడల్ స్కూల్‌లో..

మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 67 మందికి గాను 24 మంది(35 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 79 మందికి గాను 31 మంది పాస్ అయ్యారు. సీనియర్ విభాగం ఎంపీసీలో దయామణి 860, బైపీసీలో లావణ్య 874, జూనియర్ విభాగం సీఈసీలో క్రిష్ణవేణి 465, బైపీసీలో విజయ లక్ష్మి 404 మార్కులు సాధించారు.

గూడూరు విద్యార్థుల ప్రతిభ

గూడూరు: ఇంటర్ ఫలితాల్లో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ తెలిపారు. సీనియర్ బైపీసీలో మధుశేఖర్ 1000కి 970 మార్కులు, సీనియర్ హెచ్ఈసీలో కే.లక్ష్మన్న 1000కి 814, జూనియర్ ఇంటర్ హెచ్ఈసీలో కె.విజయుడు 500కు 468, బైపీసీలో బి.మయూరి 398 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.

గడివేముల మోడల్ స్కూల్‌లో 81 శాతం

గడివేముల: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. బైపీసీలో సయ్యద్ అబిదా 943, ఎంపీసీలో స్నేహిత్ కుమార్ 870 మార్కులతో ప్రతిభ చాటినట్లు చెప్పారు.



సుమలత, బైపీసీ 963



పర్విన్, బైపీసీ 928



కల్యాణి, ఎంపీసీ 914



లావణ్య, ఎంపీసీ 431

బాలికలదే హవా

కోడుమూరు రూరల్: కోడుమూరులోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో మొత్తం 38 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 23 మంది పాసయ్యారు. నందిని 440 మార్కులకు గాను 420 మార్కులు, సునీత 411మార్కులు, హరిత 406 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ సెకండ్‌ఇయర్ బైపీసీలో 30 మందికి గాను 23 మంది ఉత్తీర్ణత సాధించారు. సుమలత 963 మార్కులు, లావణ్య 930, సువర్ణ 927 మార్కులు సాధించారు. కోడుమూరు మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 77 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 32 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఎంపీసీలో లావణ్య 431 మార్కులు, బైపీసీలో లక్ష్మి 359 మార్కులు, సీఈసీలో సబియా 313 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో 88 మందికి గాను 55 మంది పాసయ్యారు. బైపీసీలో గజాలా పర్విన్ 928, ఎంపీసీలో కల్యాణి 914, సీఈసీలో సుమంత్ 835, ఎంఈసీలో మహేశ్వరి 908 మార్కులు సాధించారు. అలాగే కోడుమూరు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 69 మందికి 35మంది, సెకండ్ ఇయర్‌లో 35 మందికి 19 మంది ఉత్తీర్ణత సాధించారు.

సత్తాచాటిన పేదింటి విద్యార్థిని సుమలత

ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలో వ్యవసాయ కూలీలైన థామస్, సరోజ పెద్ద కుమార్తె సుమలత కోడుమూరు కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటోంది. ఇంటర్ సెకండ్ ఇయర్ బైపీసీలో 963 మార్కులు సాధించి సత్తాచాటింది. విద్యార్థిని తండ్రి థామస్ మాట్లాడుతూ.. కూలీ పని చేసుకుని జీవించే తనకు నలుగురు కుమార్తెలని, ఇందులో పెద్దమ్మాయి సుమలత మంచి మార్కులతో పాసవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, తన కుమార్తెను ఉన్నత చదువు చదివించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.



నాగ కార్తిక్ రెడ్డి



మధుసూదన్



నితీష్ నాయక్



సురేంద్ర



గురుప్రసాద్



రఘుసాయి



అజయ్ కుమార్



సంతోష్‌కుమార్

గురుకుల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత

కల్లూరు: కల్లూరు మండలం చిన్నటేకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం 109 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 97 మంది విద్యార్థులకు గాను 96 మంది (98.97శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డి. రామసుబ్బారెడ్డి తెలిపారు. అదే ఆవరణలోని జూనియర్ కళాశాలలో రెండో సంవత్సర విద్యార్థులు మొత్తం 114 మంది పరీక్షలకు హాజరుకాగా 112 మంది(98.52శాతం), మొదటి సంవత్సరంలో 139 మందికి 132 మంది (95.52శాతం) సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.నాగ కార్తిక్ రెడ్డి 463 మార్కులు, డి.మధుసూదన్-457, బైపీసీలో ఎన్.నితీష్ నాయక్ -428. జి.సురేంద్ర -426 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో బి.గురుప్రసాద్-980, కె.రఘుసాయి- 976, బైపీసీలో పి.వెంకట అజయ్ కుమార్ -981, పి.సంతోష్ కుమార్ -972 మార్కులతో సత్తాచాటారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అంకిత భావంతో పనిచేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ డి.రామసుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు.

కేజీబీవీ కళాశాలలో వందశాతం

మండలంలోని లక్ష్మీపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కోర్సులో మొదటి సంవత్సరం 27 మంది, రెండో సంవత్సరం 24 మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. మొదటి సంవత్సరంలో షేక్ బీబీ హజీరాబాను 490, రెండో సంవత్సరంలో కె.పల్లవి 937 మార్కులు సాధించినట్లు చెప్పారు.

ఏపీ మోడల్ స్కూల్

పెద్దపాడు ఏపీ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరంలో 83 మంది పరీక్షలకు హాజరుకాగా 48 మంది (57.83శాతం), రెండో సంవత్సరంలో 97 మందికి గాను 68 మంది (70.10శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఈరన్న రావు తెలిపారు.

ఓర్వకల్లు మోడల్ స్కూల్‌లో 69 శాతం ఉత్తర్ణత



మల్లికార్జున, ఎంపీసీ 940



మహ్మద్ ఇర్ఫాన్, బైపీసీ 952



సేగిరెడ్డి విజయ, ఎంపీసీ 935

ఓర్వకల్లు: స్థానిక మోడల్ స్కూల్‌లో 69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జోషులావాట్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సేగిరెడ్డి విజయ 935 మార్కులు, కురువ దివ్యశ్రీ 923, మంగలి ఉమాలీలావతి 922 మార్కులు, బైపీసీలో షేక్ మహ్మద్ ఇర్ఫాన్ 952, మొల్ల 949, అబ్దుల్ రజాక్ 923 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్‌లో 86 మందికి గాను 59, ప్రథమ సంవత్సరంలో 56 మందికి గాను 41 మంది పాస్ అయినట్లు వెల్లడించారు. స్థానిక ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం 51.72, ద్వితీయ సంవత్సరం 64.52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కేజీబీవీలో ప్రథమ సంవత్సరం 8 మందికి నలుగురు, ద్వితీయ సంవత్సరంలో 11 మందికి ఇద్దరు పాసైనట్లు పేర్కొన్నారు. ఎంపీసీలో బి.మల్లిఖార్జున 940 మార్కులతో ప్రతిభ చాటినట్లు తెలిపారు.

బాబును నమ్మి మోసపోవద్దు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో అవ్వను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఎన్నికలు దగ్గర పడటంతో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆపార్టీ నేతలు ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ 36వ వార్డులోని రాజీవ్‌గృహకల్ప కాలనీ, డ్రైవర్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. కాలనీలో వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అవినీతికి తావులేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల వద్దే సంక్షేమ పథకాలు అందించామన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజల ఇబ్బందులను చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసం నవరత్నాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందిస్తున్న పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, పలువురు కార్పొరేటర్లు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో నిర్మించిన సచివాలయం



బూజనూరు రైతు భరోసా కేంద్రం

బూజనూరు.. అభివృద్ధి జోరు



నాడు-నేడుతో రూపురేఖలు మారిన ఎంపీపీ పాఠశాల



గ్రంధివేములలో సీసీరోడ్డు

నాడు గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. అధ్వాన రహదారులతో అవస్థలు పడ్డారు. ప్రభుత్వ సేవలందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతి పనికి జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేది..అదంతా గతం. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నాయి. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సేవలు అందుతున్నాయి. గడివేముల మండల పరిధిలోని బూజనూరు గ్రామ అభ్విద్ధిని గత టీడీపీ పాలకులు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే పంచాయతీ రూపురేఖలు మారిపోయాయి. ప్రభుత్వం డీబీటీ ద్వారా రూ.9,76,63,467, నాన్ డీబీటీ ద్వారా రూ.3,53,39,172 కోట్లు అందించింది. గ్రామంలో రూ.62 లక్షలతో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు. రూ.కోటితో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశారు. గ్రంధివేముల గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో జలజీవన్ మిషన్ కింద పైపు లైన్ ఏర్పాటు చేసి కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మైనింగ్ ఫండ్ రూ.30 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. బూజనూరులో ఇళ్లపై వెళుతున్న 11 కేవీ విద్యుత్ తీగలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సహకారంతో మార్చు చేశారు. బూజనూరు పంచాయతీలోని ఎంపీపీ పాఠశాలను నాడు- నేడు పథకం కింద రూ.11.64 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామంలో 211 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. శివాలయాన్ని రూ.27 లక్షల సీజీఎఫ్ నిధులతో పాటు వైఎస్సార్ సీపీ నాయకుడు శివరామిరెడ్డి రూ.20 లక్షల సొంత నిధులతో జీర్ణోద్ధరణ పనులు చేశారు. ఎమ్మెల్యే చొరవతో ఎస్ఆర్‌బీసీ కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు ప్రతిప్రతిపాదనలు పంపారు.

-గడివేముల

మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం



కోడుమూరు సెబ్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్‌శేఖర్

కోడుమూరు రూరల్: ఎన్నికల దృష్ట్యా మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యానికి అడ్డుకట్ట వేయాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాయలసీమ జోన్ డిప్యూటీ కమిషనర్ విజయ్‌శేఖర్ ఆదేశించారు. శుక్రవారం కోడుమూరు సెబ్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం, సారా స్థావరాలపై దాడులను విస్తృతం చేయాలని, ముఖ్యంగా మద్యం నిల్వ చేసే గోదాములు, రవాణా కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులను బైండోవర్ చేయాలని కోడుమూరు సెబ్ సీఐ రామాంజనేయులుకు సూచించారు. తుంగభద్ర నదిలో నీరు లేనందున తెలంగాణ నుంచి నడిచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మద్యం రవాణాను అడ్డుకోవడంలో చురుగ్గా వ్యవహరిస్తున్న కోడుమూరు సెబ్ సిబ్బందిని అభినందించారు.

చిల్డ్రన్స్ హోంకు బాలుడి తరలింపు

పత్తికొండ రూరల్: పత్తికొండలో పలు చోట్ల బీడీ బంకులు, దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీ చేసిన కేసులో నిందితుడైన బాలుడిని చిల్డ్రన్స్ హోంకు తరలించినట్లు సీఐ మురళీమోహన్ శుక్రవారం తెలిపారు. బాలుడు ఒకేరోజు పలుచోట్ల ఒకేరీతిలో దొంగతనానికి పాల్పడడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి అదుపులోకి తీసుకున్నారు. అతడు డోన్‌కు చెందిన బాలుడిగా తెలిసింది.